మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 12-09-2025 | సంపుటి : 14 | సంచిక :97 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 12-09-2025 | Volume :14 | Issue:97 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది..



హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం అడ్డుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(గురువారం) హైదరాబాద్‌లోని మంత్రి పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి బీసీ విజయోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం జనసమీకరణ

2 లో

# భారీ వర్షాలు

## సీఎం కీలక ఆదేశాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వర్టుల పైనుంచి నీటి ప్రవాహాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వదర నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

## నిరుద్యోగుల గొంతుకోసిన కాంగ్రెస్



హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సర్కారు కొలువు కోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్ని... అమ్మా, నాన్నల కష్టార్జితాన్ని ధారపోసి పోటీ పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని ఈ కాంగ్రెస్ సర్కార్ వమ్ముజేసిందని ధ్వజమెత్తారు మాజీమంత్రి కేటీఆర్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమైందని మండిపడ్డారు. అంగట్లో కొలువులు అమ్ముకొని ఈ ప్రభుత్వం నిరుద్యోగుల గొంతుకోసిందని ఆక్షేపించారు. గ్రూప్- 1 పరీక్ష నిర్వహణలో ఫెయిలైన రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని హెచ్చరించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లుగా గ్రూప్ -1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ -1 పరీక్షలో అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేయాలని సూచించారు. గ్రూప్ -1 పరీక్షలో అసలు దొంగలెవరో తేల్చాలని కోరారు. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేకంగా అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ప్రోటోకాల్ పాటించడం లేదు..



ఢిల్లీ: ఎప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా ప్రోటోకాల్స్ ను ఉల్లంఘించారని ఆరోపిస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీకి సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ లేఖ రాసింది. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకూ లేఖ రాసింది. లేఖలో రాహుల్ గాంధీ తన భద్రతను సీరియస్‌గా తీసుకోవడం లేదని సీఆర్‌పీఎఫ్ వీవీఐపీ సెక్యూరిటీ చీఫ్ సునీల్ జూన్ ఆరోపించారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా విదేశాలకు ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ చేసిన విదేశీ పర్యటనల గురించీ సునీల్ జూన్ లేఖలో ప్రస్తావించారు. ఇటలీ (డిసెంబర్ 30 నుంచి జనవరి 9 వరకు), వియత్నాం (మార్చి 12 నుంచి 17 వరకు), దుబాయ్ (ఏప్రిల్ 17 నుంచి 23 వరకు), ఖతార్ (జూన్ 11 నుంచి 18 వరకు), లండన్ (జూన్ 25 నుంచి జులై 6 వరకు), మలేషియా (సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు) వంటి దేశాల్లో ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఆయన పర్యటించారని పేర్కొన్నారు. %జ్రాఖీ% బుక్కులోని ప్రోటోకాల్స్ ను రాహుల్ ఉల్లంఘిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాహుల్ గాంధీకి అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ (%ూూా%)తో %గ%ం కేటగిరీ భద్రతను కల్పిస్తున్నట్లు %జ్రాఖీ%

2 లో

### పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం..

## తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం

2 లో



## రాజీనామా



న్యూఢిలీ సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ కు మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలను రాష్ట్రపతి అప్పగించారు. ఆచార్య దేవవ్రత్ గుజరాత్ బాధ్యతతో పాటు మహారాష్ట్ర గవర్నర్ బాధ్యతలను కూడా నిర్వహిస్తారు. సెప్టెంబర్ 12న సీపీ రాధాకృష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి భవన్ అందించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ 452 ఓట్లు పొందారు.

మంగళవారం (సెప్టెంబర్ 10) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు

2 లో

## యూరియా కొరత కేంద్రం నిర్వాకమే

- -రైతులు లైన్లలో నిలబడటం బాధ కలిగించింది
- -ప్లాస్టిక్‌ను నివారించేందుకు మహిళలకు స్టీల్ బ్యాంకులు
- - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్, సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) యూరియా కొరత రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ సైదాపూర్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నలరామయ్యపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకు సామగ్రి, ఆకునూర్‌లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో డార్మెటరీ హాల్, ఓపెన్ జిమ్ ప్రారంభించారు. హహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకు సామగ్రి పంపిణీ చేశారు. వెంకటేశ్వర్లపల్లి, సోమారం గ్రామ పంచాయతీ పరిధిలోని బూడిదపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్‌లు ప్రారంభించారు. ఎక్లాస్‌పూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, మహిళలకు స్టీల్ బ్యాంకు సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నది వాస్తవమేనన్నారు. కొన్ని నిజాలు ఒప్పుకోక తప్పదన్నారు. రైతులు లైన్లో నిలబడితే బాధేసిందని అన్నారు. యూరియా కొరతపై స్థానిక ఎమ్మెల్యేగా బాధ్యత వహిస్తున్నానన్నారు. యూరియా కొరతపై ప్రతిరోజు కలెక్టర్‌తో మాట్లాడుతున్నానన్నారు. రైతులకు సరిపడా యూరియా తెచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కేంద్రం నుంచి రాష్టానికి పరిపడా యూరియా రాకపోవడం వల్ల కొరత ఏర్పడుతున్నదన్నారు. ప్లాస్టిక్‌ను నివారించేందుకు మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలలో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేద ప్రజల కల సాకారమైందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, వెన్నేపల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది..

ఏర్పాట్లపై చర్చించామని తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్లతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. బహుజన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదు: బీర్ల ఐలయ్య

గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని తెలిపారు. ప్రజా పాలనతో, బీర్ల ఫౌండేషన్ సహకారంతో పేదలకు ప్రోత్సాహం ఇస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు పట్టుబట్టలు, పొట్టేలు బహుకరిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకు అతీతంగా ఇస్తున్నామని మాటిచ్చారు. 2007లో వర్టూర్ గ్రామంలో దళిత వాడల్లో మాజీ సీఎం కేసీఆర్ పల్లెనిద్ర చేశారని గుర్తుచేశారు. అప్పుడు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని పేదలకు కేసీఆర్ చెప్పారని.. కానీ తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ధ్వజమెత్తారు. పేదలను కేసీఆర్ నట్టేట ముంచారని మండిపడ్డారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు ఉంటే అధికారంలోకి వచ్చిన వారంలోపే బీఆర్ఎస్ నేతల అరెస్టులు ఉండేవని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ భద్రతా ప్రోటోకాల్ పాటించడం లేదు..

అధికారి తెలిపారు. %గం బాబా% అనేది ఎక్కువ ప్రమాదం పొంచి ఉన్న వ్యక్తులకు అందించే అత్యున్నత స్థాయి రక్షణల్లో ఒకటిగా పేర్కొన్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండోలతో సహా దాదాపు 55 మంది భద్రతా సిబ్బందిని రాహుల్ గాంధీ కలిగి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. %బాబా% కింద భద్రతా సిబ్బంది, స్థానిక పోలీసులు, నిఘా అధికారుల సమన్వయంతో వీఐపీలు సందర్శించే ప్రదేశాల్లో ముందస్తు నిఘా నిర్వహిస్తారని వెల్లడించారు.అయితే 2023లో కశ్మీర్ యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీకి ఊహించని విధంగా భారీ జనసమూహం స్వాగతం పలికారు. అప్పుడు భద్రతా ఏర్పాట్లలో లోపాలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఆయన జనసమూహం మధ్యలో ఇరుక్కుపోయారని, దాదాపు 30 నిమిషాల పాటు కదలలేకపోయారని పార్టీ వివరించింది. తాజాగా.. డిసెంబర్ 24న దేశ రాజధానిలోకి ప్రవేశించిన భారత్ జోడో యాత్రలో భద్రతా ఉల్లంఘనలు జరిగాయని ఆరోపిస్తూ కొన్ని రోజుల క్రితం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కాంగ్రెస్ లేఖ రాసిన విషయం తెలిసిందే.

కాగా, రాహుల్ గాంధీ గురించి సీఆర్ఎఫ్ లేఖ రాయడం ఇదే మొదటిసారి కాదు. 2020 నుంచి 113 సార్లు భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు గతంలోనూ సీఆర్పీఎఫ్ ఆరోపించింది.

## పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం..

# తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు

చేసింది.ఇక ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరపు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు.

అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేతపై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన సిపి రాధాకృష్ణన్.

న్యూఢిల్లీలోని కొత్త పార్లమెంట్ హౌస్‌లో కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్ జరిగింది. ఆ తర్వాత ఓట్లు లెక్కించారు. ఇందులో సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం సాధించారు. భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, ఇండియా బ్లాక్ అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి మధ్య పోటీ పడ్డారు.

ఎన్నికల సంఘం ప్రకారం, ఉపరాష్ట్రపతి ఎన్నికకు మొత్తం ఓటర్ల సంఖ్య 788. అందులో 7 ఖాళీలు ఉన్నందున, ఓటర్ల సంఖ్య 781. మంగళవారం జరిగిన ఓటింగ్‌లో 768 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 13 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. %చీణూ% అభ్యర్థి రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఉమ్మడి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి.

సీపీ రాధాకృష్ణన్ జూలై 31, 2024న మహారాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్‌గా, ఉన్నత విద్య నాణ్యత, గ్రామీణాభివృద్ధిపై ఆయన దృష్టి సారించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా మారడానికి ముందు, ఆయన జార?ండ్, తెలంగాణ గవర్నర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. 1998లో, ఆయన మొదటిసారి కోయంబత్తూరు నుండి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1999లో ఆయన మళ్ళీ ఎంపీగా గెలుపొందారు. బీజేపీలో అనేక పదవులు నిర్వహించారు. రాధాకృష్ణన్ 1957లో తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. ఆయన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.




# కృష్ణ కాలనీలో సిసి రోడ్లను ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ . విజయ్ శ్రీ రజాలి





**కాజిపేట్ ,సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్ ):** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 63వ డివిజన్లోని కృష్ణ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి కృష్ణానగర్ కాలనీవాసులు సిసి రోడ్లు లేక వాటర్ పైప్లైన్ లేక నానా ఇబ్బందులు పడ్డారు ఈ సమాచారం కార్పొరేటర్ మన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సిసి రోడ్లను మంజూరు చేశారు డివిజన్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నంది నూరి కుమార్ స్వామి క్రాంతి భరద్వాజ్ సయ్యద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

# భ్రమణి ఫ్లెక్సీ షాప్ ని ప్రారంభించిన మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ – 1 లో యువజన కాంగ్రెస్ మెంబర్ నరేష్ కి సంబందించిన భ్రమణి ఫ్లెక్స్ షాప్ ని ప మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగులపై ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పథకాలపై మొగ్గు చూపాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగులకు అవసరమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు గన్నారం విజయ్ కుమార్, హబ్సిగూడ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రజ్జన, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్ ,సాయికిరణ్, కలీం మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ ప్రజల వారధి సాంస్కృతిక సారథి చైర్మన్ గుమ్మడి వెన్నెల

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** గురువారం మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీ కల్చరల్ కాంప్లెక్స్ సాంస్కృతిక సారథి ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల సాంస్కృతిక సారథుల రివ్యూ మీటింగ్ లో సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులతో సమావేశమై ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గుమ్మడి వెన్నెల ఆదేశించారు సాంస్కృతిక సారథి కళాకారులు అభివృద్ధి పథకాలపై చేస్తున్న ప్రోగ్రామ్స్ కు అభినందించి సౌండ్ బాక్సులు అందజేసి ఇలాగే ఇంకా ముందుకు కొనసాగాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు ఈ సమావేశంలో సాంస్కృతిక సారథి ఏవో విజయ్ కుమార్ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, సాంస్కృతిక సారథి టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, సాంస్కృతిక సారథి జిల్లా ప్రధాన కార్యదర్శి, పల్లెల రాములు, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కుంద మల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేసిన మాధవరం కృష్ణారావు





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట డివిజన్ మాతాజీ నగర్ లో 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ,తన నియోజకవర్గంలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారని ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేసేందుకు తనవంతు సహాయంగా వారికి శిక్షణ ఇప్పించి తమ సొంత నిధులతో కుట్టుమిషన్లు అందించడం జరుగుతుందని, ఇప్పటికే నియోజకవర్గంలో 2000 మందికి పైగా అందించామని ఇకముందు కూడా ప్రతి సంవత్సరం శిక్షణ ఇప్పించి,వారికి కుట్టు మిషన్లు అందించే దిశగా కృషి చేస్తున్నామని, ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న ఖార్డ్ సంస్థ అధినేత సుమన్ మంజులత దంపతులను అభినందించారు. వారికి శిక్షణ అందించి సరైన నైపుణ్యం అందిస్తున్నందుకు వారు చేసే సేవా కార్యక్రమాలకు అభినందిస్తున్నానని అన్నారు. అలాగే మహిళలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని, ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తనని నేరుగా సంప్రదించవచ్చని గుర్తు చేశారు. అదేవిధంగా సురభి వాణి దేవి మాట్లాడుతూ మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని ఖార్డు సంస్థ అధినేతలు మంజులత దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్,జనరల్ సెక్రెటరీ నరేష్ ,మహిళ ప్రెసిడెంట్ సునీత ,మాతాజీ నగర్ సీనియర్ నాయకులు గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ వ్యాపారి రాకేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** కూకట్పల్లి స్టీల్ వ్యాపారి రాకేష్ భార్యను దారుణంగా హత్య చేసిన ఇద్దరు పనివాళ్ళు ను కటినంగా శిక్షించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలం అయింది అని,కూకట్ పల్లి లో తరచూ హత్యలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చిన్నపిల్ల సహస్ర హత్యకేసు, కే.పి.హెచ్.బి లో వృద్ధ దంపతులను కట్టేసి డబ్బులు ఎత్తుకెళ్లారు అని గుర్తు చేశారు.

హొం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పోలీసు శాఖ పై దృష్టిసారిచట్లేదు అని అన్నారు. ఇప్పటికైనా శాంతి భద్రతలు పై దృష్టి పెట్టాలని,తప్పు చేయాలన్న ఆలోచనే రాకుండా నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బండి రమేష్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**కూకట్ పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్లో బుధవారం హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను టి పి సి సి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ , కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ గురువారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతురాలి భర్త రాకేష్ అగర్వాల్ ను, పోలీసులను సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.ఈ ఘటనను ఖండించారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ,ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జె ఎన్ టి యు యూనివర్సిటీ వద్ద నెలకొన్న ఉద్రిక్తత





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని బి ఆర్ ఎస్ వి శాంతియుత నిరసనలో భాగంగా జేఎన్టీయూ యూనివర్సిటీ మెయిన్ గేటు దగర

నిరుద్యోగ విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేస్తుంటే అరెస్ట్ చేసి జేఎన్టీయూ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి అశ్వంత్ కుమార్ మాట్లాడతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదు, గ్రూప్ -1పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.జీవో నెం 29 రద్దు చేయాలి, జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలి. గ్రూప్ -1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి.

హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలి.గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టి జి పి ఎస్ సి చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలి. లేనియడల ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదు గ్రూప్ -1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బి ఆర్ ఎస్ వి పోరాటం చేయక తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు అఖిల్, కళ్యాణ్, రాజు, గోలకొండ రాజు, విక్రమ్, శివ, శ్రావణ, దుర్గ, అక్షయ,రమణ,తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ లో ఓం సాయి ఐ క్లినిక్, ఆప్టికల్స్ మూడవ బ్రాంచ్ ప్రారంభం

## - అడ్వకేట్ నేర్ధం అనూష గౌడ్ లీగల్ కన్సల్టేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన నేర్ధం ఈశ్వరమ్మ





**ఉప్పల్, సెప్టెంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):**ఉప్పల్- చిలుకా నగర్ నగర్ ప్రధాన రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురునోవా బేక్విట్ హాల్ బిల్డింగ్ మొదటి అంతస్తు లోఆదర్శ్ నగర్ లో ఉప్పల్ ప్రజలచే 30 సంవత్సరాల అభిమానాన్ని, ఆదరణని పొందిన ఓం సాయి ఐ క్లినిక్ %ద%ఆప్టికల్స్ మూడో బ్రాంచ్ ను ప్రారంభించారు.

ఓం సాయి హెూమియోపతి క్లినిక్, స్టోర్డాక్టర్ నేర్ధం మనిషా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు.అడ్వకేట్ నేర్ధం అనూష గౌడ్ లీగల్ కన్సల్టెన్ కార్యాలయాన్ని నేర్ధం ఈశ్వరమ్మ గౌడ్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులు నేర్ధం భాస్కర్ గౌడ్, నేర్ధం విజయలక్ష్మి, పంజాల వెంకటేష్ గౌడ్,నేర్ధం సౌభాగ్య లక్ష్మి, నేర్ధం స్నేహ, డాక్టరు మనిషాగౌడ్, అడ్వకేట్ అనూష గౌడ్,నేర్ధం బాలకృష్ణ గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.

# ఏపీకి అల్పపీడన పిడుగు.. ఈ జిల్లాలకు భారీ రెయిన్ అలెర్ట్.. బీ అలెర్ట్.!

ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మీదుగా సముద్ర మట్టానికి 4.5 కి.మీ ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో పశ్చిమమధ్య బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి వలన రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు నమోదైయ్యేందుకు అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి 40-50 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న రెండు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.శుక్రవారం(12-09-2025) ౨ పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, వైఎస్సార్ కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# ఉత్తము ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల విద్యా వనరుల కేంద్రం లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో 15 మందికి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా శాలువా కప్పి సన్మానం చేసిన ఎంఈఓ కళావతి. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జిల్లేపల్లి జానయ్య ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సూర్యాపేట జిల్లా విద్యాశాఖ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగింది.

ఈ సందర్భంగా తిరుమలగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం జిల్లేపల్లి జానయ్య ఘనంగా సన్మానించారు.

ఇట్టి కార్యక్మంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ మృత్యుంజయ , సీనియర్ ఆంగ్ల అధ్యాపకులు బాల్త శ్రీనివాస్ , సీనియర్ తెలుగు అధ్యాపకులు గుండగాని శ్రీనివాస్ మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు



**పోచారం సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని కాచివానీ సింగారంలో సర్వేనెంబర్ 66 ప్రభుత్వ స్థలంలో తాసిల్దార్ రజిని ఆదేశానుసారం అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది. రజిని మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఎవరైనా ఎటువంటి నిర్మాణాలు జరిపితే, వాటిని నిర్దాక్షిణ్యంగా తీసివేసి వారిపై క్రిమినల్ కేసు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సాయిరాం, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, వీఆర్ఏ రాజేష్ , జిపిఓ రవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయశాఖ మెగా లోకదాలత్ వినియోగించుకోండి -సిఐ బాలస్వామి

**ఘట్కేసర్ సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ బాలస్వామి మాట్లాడుతూ న్యాయశాఖ ఆధ్వర్యంలో మెగా లోకగలత్ ఈనెల 13వ (శనివారం) తారీకు వరకు నిర్వహించబడుతుంది. కావున కేసుల రాజీ కోసం ప్రయత్నం చేసేవారు, రాజీకి సిద్ధంగా ఉన్నవారు, కేసులు ఉన్నవారు కేసులను క్లోజ్ చేసుకోవడానికి ఇదొక సువర్ణ అవకాశం, ప్రజలందరూ దీన్ని వినియోగించగలరని అని అన్నారు.



# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**రామంతాపూర్ (నమస్తే హైదరాబాద్) :** రామంతపూర్ బాల భారతి ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.కపరదేశ్వర రావు వారి స్వంత. ఖర్చు లతో సుమారు 200 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. సమాజంలోని పేద విద్యార్థుల అభ్యున్నతి కి సహాయం చేయడం సంతృప్తి నిస్తుందని అన్నారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్. కప్రదేశ్వర్ రావు తో పాటు, హెచ్ఎం కె. నాగలక్ష్మి బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు కాలనీ హెచ్ఎంటి నగర్ లింకు రోడ్డుకు మహర్దశ : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

17 లక్షల రూపాయలతో నూతన రోడ్డు నిర్మాణ పనులు : కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, సెప్టెంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హైకోర్టు కాలనీ నుండి హెచ్ఎంటి కాలనీ వరకు ఉన్న మట్టి రోడ్డు బాగా పాడైపోయి పెద్ద పెద్ద గుంటల మయంగా మారిందని అటు వాకర్లకు, టూవీలర్ల రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని 25 కాలనీలా ప్రజలు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
వెంటనే స్పందించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసి మట్టి రోడ్లు ను బాగు చేయాల్సిందిగా కోరడం జరిగింది, వెంటనే స్పందించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు సుమారు 17 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో దానికి సంబంధించిన ఇరిగేషన్ ఏఈ. సుధీర్, కాంట్రాక్టర్ తో రోడ్డు పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఇరిగేషన్ ఏఈ సుధీర్ కి వీలైనంత తొందరలో రోడ్డు మరమ్మత్తులు పనులు చేపట్టి నూతన రోడ్డు ని వీలైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు.
కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఎండి గౌస్, ఎండి షఫీ, శ్యామ్ బంటి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరత అంటూ వైసీపీ అసత్య ప్రచారం మానుకోవాలి గంగారావు



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో యూరియా కొరత అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అసత్య ప్రచారం చేస్తూ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు గురువారం అన్నారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పుష్కలంగా యూరియా రైతులకు అందుబాటులో ఉందని కూటమి ప్రభుత్వం చెబుతుంటే వైసీపీ దానిని కట్టు కథలుగా చిత్రించటం హాస్యాస్పదం అన్నారు ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని తెలిపారు అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్, సూపర్ హిట్టు బహిరంగ సభ విజయవంతంగా అయిందని గంగారావు అన్నారు

# జీఎస్టీ రద్దు చేయటం హర్షనీయం మంచాల రమేష్



**నమస్తే హైదరాబాద్ :** భీమా ప్రీమియంపై జిఎస్టి రద్దు చేయడం హర్షణీయమని సత్తెనపల్లి బ్రాంచి ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెదకూరపాడు మండలం హుస్సేనగరం గ్రామానికి చెందిన మంచాల రమేష్ గురువారం అన్నారు. 75త్యాళ్ళూరులో ఏజెంట్స్ ఎక్జిక్యూటివ్ కమిటీ సమావేశం బ్రాంచ్ సెక్రటరీ ఈదా శ్రీనివాసరెడ్డి గృహంలో జరిగింది. ప్రెసిడెంట్ రమేష్ మాట్లాడుతూ ఏజెంట్స్ అసోసియేషన్ పోరాటాలవల్ల ఇన్సూరెన్సు ప్రీమియం మీద జీఎస్టీ రద్దు చేయడం జరిగిందని ఇది పాలసీదారులకు ఎంతో ఉపయోగమని అన్నారు ,డివిజన్ ట్రెజరర్ పసుమర్తి జగన్నాధం మాట్లాడుతూ ప్రతి ఒక్క యూనియన్ నాయకులు బాగా పని చేసి సభ్యత్వాలు ఎక్కవ చేసి యూనియన్ ని ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శంకరరావు ,కె.విజయశ్రీ ,పి .హైమావతి ,డి.కోటేశ్వరరావు ,.సాంబశివరావు ,.పవన్ ,షేక్ సుభాని ,కృష్ణా రెడ్డి పాల్గొన్నారు .

# బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి





బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్‌లోని గణేష్‌నగర్‌లో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కాలనీలోని అపురూప హైట్స్ సమీపంలోని ఎడిఫై స్కూల్ ప్రాంగణంలో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను ఏర్పాటు చేశారు.బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రోపరేటర్స్ చైతన్య మురళి అమూల్య, సల్ల ప్రభాకర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి వివిధ స్కూల్స్ కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# వర్షంలో 2వ రోజు రిలే నిరాహార దీక్ష





**ఘట్కేసర్ సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట వర్షం ని సైతం లెక్కచేయకుండా రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.రిలే నిరాహార దీక్షలో వేసి లక్ష్మారెడ్డి, జి సంజీవరెడ్డి, ఎస్ బాల్రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, బొక్క కృష్ణారెడ్డి, వర్థ్య మహేందర్ నాయక్, గ్యార వెంకటేష్, వి మహేష్ గౌడ్, పి శ్రీనివాస్, భాస్కర్, భాను ప్రకాష్, దామోదర్ రెడ్డి పాల్గొని వర్షంలో సైతం రిలే నిరాహార దీక్ష కొనసాగించారు.
దీక్షకు సంఘీభావంగా కొమ్మిడి శోభ రెడ్డి, పన్నాల కొండల్ రెడ్డి, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, బచ్చు నగేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.
రైతు రుణమాఫీ వచ్చేవరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని సభాముఖంగా తెలియజేశారు.

# స్కూల్ గేమ్స్‌పై నిర్లక్ష్యమేల?!

హనుమకొండ, సెప్టెంబరు 11 స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫఐ) క్రీడా పోటీల నిర్వహణలో జాప్యం జరుగుతోంది. ఎస్‌జీఎఫఐ తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు మొదటి, రెండో వారంలో మండలస్థాయి టోర్నమెంట్లు పూర్తి కావాలి. మూడో వారంలో జోనల్ (అంతర్‌మండల) టోర్నమెంట్స్‌తో పాటు జిల్లా టీమ్‌ల ఎంపిక జరగాలి. సెప్టెంబర్ 2వవారంలో జిల్లా స్పోర్ట్స్ జోన్ టోర్నమెంట్స్‌తో పాటు ఎంపికలు, నాలుగోవారంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్పోర్ట్స్ జోన్స్ టోర్నమెంట్‌తో పాటు ఎంపికలు జరగాలి. రాష్ట్రస్థాయి టీమ్‌ల ఎంపికలో పది ఉమ్మడి జిల్లాల స్పోర్ట్స్ జోన్స్ క్రీడాకారులు పాల్గొంటారు. ఇవి అక్టోబర్ మొదటి వారంలో జరగాలి.
అటకెక్కిన తొలి షెడ్యూల్ గత జూన్ 27న పాఠశాల విద్యా కమిషనర్ నవీన్ నికోలస్ ప్రకటించిన ఈ షెడ్యూల్ రాష్ట్రస్థాయిలో, జిల్లాల స్థాయిలో ఎస్‌జీఎఫజీ సెక్రెటరీల నియామకం జరగకపోవడంతో అటకెక్కింది. వాస్తవంగా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల కాలపరిమితి రెండేళ్లు. ఈ యేడు మార్చినెలాఖరుతోనే ముగిసింది. ఆ వెంటనే ఏప్రిల్, లేదా మే నెలలో కొత్తవారి నియామకాల ప్రక్రియ పూర్తికావాలి. కానీ వీటిని ఆగస్టు వరకు నానబెట్టారు. 2025-26 సంవత్సరానికి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు షెడ్యూల్ జారీ అయినా కదలిక లేదు. ఆయా జిల్లాల స్థాయిలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణ బాధ్యత సెక్రెటరీలది. వారే లేకపోవడంతో జూన్‌లో జారీ అయిన షెడ్యూల్ బట్టదాఖలైంది.
ఎట్టకేలకు..5 నెలల తర్వాత ఎట్టకేలకు ఇటీవల నాలుగు జిల్లాలు హనుమకొండ, వరంగల్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కొత్తగా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల నియామకం జరిగింది. మిగతా రెండు జిల్లాలు మహబూబాబాద్, ములుగు జిల్లాలకు ప్రస్తుతం ఉన్న సెక్రెటరీల కాలపరిమితి ఇంకో యేడు ఉండడంతో వారే కొనసాగుతున్నారు. హనుమకొండ జిల్లాకు కాజీపేట మండలం తరాలపల్లి హైస్కూల్ పీడీ వెలిశెట్టి ప్రశాంత్ కుమార్, వరంగల్ జిల్లాకు సారంగపాణి, జనగామ జిల్లాకు జనగామ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల పీడీ ఆడెపు శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు జయపాల్ నియమితులయ్యారు. మహబూబాబాద్ జిల్లాకు నెల్లికుదురు మండలం మునిగలవీడు ఉన్నత పాఠశాల పీడీ గండి సత్యనారాయణ, ములుగు జిల్లాకు వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ బలుగు వేణు కొనసాగుతున్నారు.
జిల్లాతో పాటు మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రతీ మండలానికి ఒక ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ఉంటారు. ఉమ్మడి జిల్లాలోని 75 మండలాలకు ఒక్కొక్కరు చొప్పున నియామకం కావాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఇంకా మొదలే కాలేదు. వీరి నియామకాలు పూర్తయితే తప్ప తొలుత మండల స్థాయిలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించే అవకాశం లేదు. కాగా, అండర్-19 (ఇంటర్మీడియట్ విద్య) విద్యార్థుల ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు ఉమ్మడి జిల్లా అంతటికీ ఒక్కరే ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ఉంటారు. ఉమ్మడి జిల్లా అండర్-19 కళాశాలల ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వెలిశెట్టి ప్రశాంత్ కుమారే నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం డీఈవో వాసంతి ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పోస్టు ఇటీవలే భర్తీ అయింది. ఐఏఎస్ అధికారిణి ఉషారాణి నియమితులయ్యారు.
కొత్త షెడ్యూల్ ఎప్పుడు?ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు కొత్త షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీలతో జరిగే సమావేశంలో దీనిని ఖరారు చేస్తారు. క్రీడా పోటీల నిర్వహణపై ఇటీవల జూమ్ సమావేశం మాత్రమే జరిగింది.. కానీ పూర్తిస్థాయి సన్నాహక సమావేశం జరగక పోవడంతో తాజా షెడ్యూల్ ఖరారులో జాప్యం జరుగుతోంది. సెప్టెంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీతో జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల సమావేశం జరగనున్నట్టు తెలుస్తోంది. ఇందులో షెడ్యూల్ ఖరారైతే తప్ప.. ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం కావు. ఆరు నుంచి ఇంటర్ వరకు..ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5800కుపైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు 250కిపైగా కేజీబీవీలు, గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో పాఠశాల స్థాయిలో చదువుతున్న విద్యార్థులు అండర్ -14, అండర్ -17 విభాగంలో, ఇంటర్ విద్యార్థులు అండర్-19 విభాగంలో బాల బాలికలకు వేర్వేరుగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. వీటితో పాటు అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చదరంగం, టెన్నిస్, బాస్కెట్‌బాల్ తదితర క్రీడల్లో కూడా పోటీలు జరుగుతాయి. ఇక్కడ ప్రతిభ చాటిన విద్యార్థులు జాతీయ స్థాయి వరకు రాణించేందుకు అవకాశం ఉంటుంది. ఏ ఏ క్రీడలు ఎక్కడ నిర్వహించాలి? మండల స్థాయిలో ఎవరికి బాధ్యతలు అప్పగించాలి?

## ముగిసిన జోనల్ లెవెల్ టోర్నమెంట్, బహుమతులు అందజేసిన శ్రీకాంత్ రెడ్డి, నిత్యానంద్





**పోచారం సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నజిగూడలో యాదాద్రి పార్కులో 69వ ఎస్ ఎఫ్ జోనల్ టోర్నమెంట్ సెలక్షన్ కమిటీ, అండర్ 14 మరియు అండర్ 17 వయసుగల పురుషులు మహిళలకు గెలిచిన వారికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు టీం రేవంతన్న సభ్యులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ మేమెంటోళ్లు అందజేయడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన అండర్ 17 ఎం జి పి టి బాయ్స్ ఘనపూర్, గర్ల్స్ లో టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ అంకుషాపూర్, అండర్ 14 బాయ్స్ ఎస్ పి ఆర్ స్కూల్, గర్ల్స్ ఎం పి హెచ్ ఎస్ ఔషపూర్. గెలుపొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, జోనల్ సెక్రెటరీ శ్రీరాములు, కబడ్డీ కోచ్ తిరుమల్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ లో చెంగిచెర్ల చెరువు నుండి ప్రవహిస్తున్న వరద నీరు హెచ్ఎండిఏ వెంచర్ కింది భాగం నుండి ముంపుకు గురవుతు ఈస్ట్ సాయి నగర్ కాలనీ రోడ్లన్నీ జలమయమవుతున్న కారణంగా ఆ నీటి ప్రవాహాన్ని ప్రతాపూర్ చెరువు మీదుగా మూసి నదిలో కలపడానికి స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ రూట్ మ్యాప్ ని హెచ్ఎండిఏ అధికారులు మరియు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈస్ట్ సాయి నగర్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు మరియు కాలనీవాసులతో కలిసి మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ పరిశీలించారు. వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.

## మిషన్ శక్తి సంకల్పం పై అవగాహన కార్యక్రమం...!








**నమస్తే హైదరాబాద్:** వేటపాలెం లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు సమావేశం హాలు నందు సిడిపిఓ ఝాన్సీ ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంకల్పం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ ఝాన్సీ మాట్లాడుతూ 10 రోజులపాటు ఆయా సెక్టార్ల నందు మిషన్ శక్తి సంకల్పం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు కిషోర్ బాలికలలో రక్తహీనతను గుర్తించి వారికి పౌష్టిక ఆహారం గురించి తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలను ఎదగనిద్దాం, బాల్య వివాహాలను నివారిద్దాం అనే నినాదాన్ని తల్లిదండ్రుల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఝాన్సీ తెలియ చేశారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం అనే అంశాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. అందరం కలిసికట్టుగా పనిచేసి మిషన్ శక్తి సంకల్పం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లుశేషమ్మ, కుమ్మద్వతి, శేషమ్మ, సబిత, ప్రసన్నకుమారి, శ్యామల, ఏవి శేషమ్మ, హెల్త్ సిబ్బంది మార్తమ్మ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని రణభేరి

**నమస్తే హైదరాబాద్:** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు ఆధ్వర్యంలో రణభేరి పోస్టర్ను ఆవిష్కరించారు. మండలంలోని గురువారం తాళ్లూరులో ప్రాథమిక పాఠశాలలో ఆవిష్కరణ చేపట్టారు. సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుండి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు బృందాలుగా పర్యటించడం. ఉపాధ్యాయులను ఉద్యమానికి సిద్ధం చేయటం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 25న విజయవాడలో వేలాది మందితో బహిరంగ సభ నిర్వహించి సమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి అల్టిమేట్ ఇవ్వడం ద్వారా రణభేరి మ్రోగించాలని నిర్ణయించామన్నారు. 12వ పిఆర్సి కమిటీకి వెంటనే కమిషనర్ నియమించాలన్నారు. ఒక డి ఏ కూడా విడుదల చేయలేదన్నారు. ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలన్నారు. బోధనేతర కార్యక్రమాలు చుట్టూ ఉపాధ్యాయులను తిప్పటం విరమించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ నలుగురు లేదా ఐదుగురు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి సర్వీసు రూల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే ప్రకాష్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి శివ శంకర్రావు, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, కే సుబ్బారావు, యుటిఎఫ్ మండల బాధ్యులు ఏవి సతీష్ ఏ శంకరయ్య షేక్ ముస్తఫా, జె నరేష్ పాల్గొన్నారు.




## నారా లోకేష్ కృషితో నేపాల్ నుండి తెలుగు ప్రజలు సురక్షితంగా స్వస్థలాలకు చేరుతున్నారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్):** నేపాల్ లో ఉన్న తెలుగువారికి అండగా నిలిచి వారికి రక్షణ కల్పించే విధంగా మంత్రి నారా లోకేష్ చేసిన కృషి ప్రశంసనీయమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేపాల్ లో జరుగుతున్న మారణహోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే లోకేష్ యుద్ధప్రాధిపదికన స్పందించారన్నారు. అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకుని రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు.

ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేశారన్నారు.

మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారన్నారు.

కేంద్రం ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.

కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారన్నారు.


నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదన్నారు.

గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారన్నారు.

ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడం జరిగిందన్నారు.

మంత్రి లోకేష్ తెలుగు వారి కోసం చేసిన కృషికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయానికి కంప్యూటర్ల వితరణ



**నమస్తే హైదరాబాద్ :** ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచనతో లక్ష రూపాయలు విలువైన కంప్యూటర్ పరికరాలు అందజేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల.... పెదకూరపాడు తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్లు మరమ్మతులు గురై రెవెన్యూ సేవలకు జరుగుతున్న జాప్యం, సిబ్బంది పడుతున్న అవస్థలను తాసిల్దార్ ధనలక్ష్మి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల మాజీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ దృష్టికి తీసుకువచ్చారు.. స్పందించిన ఆయన లక్ష రూపాయలు వెచ్చించి మూడు కంప్యూటర్లు సమకూర్చారు. గురువారం సదరు కంప్యూటర్, ప్రింటర్ పరికరాలను నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, పెదకూరపాడు మండల బీసీ నాయకులు కోరంపల్లి నరేంద్ర, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మక్కెన సాగర్ తో కలసి తాసిల్దార్ ధనలక్ష్మికి వాటిని అందజేసి ప్రారంభించారు. రెవెన్యూ సత్వర సేవలకు కంప్యూటర్లు ఉపకరిస్తాయని దాత రమేష్ కృషిని ఈ సందర్భంగా తాసిల్దార్ అభినందించారు...

## పోలీసుల అదుపులో నకిలి విలేకరి... పరారిలో మరో ఇద్దరు... వారికోసం గాలింపు...




**నమస్తే హైదరాబాద్ :** పొదిలి పట్టణంలోని ఒక ప్రైవేటు ప్రథమ చికిత్స వైద్యశాలకు ముగ్గురు వ్యక్తులు వచ్చి ప్రాథమిక వైద్యున్ని నీకు కనీస అర్హతులు లేకుండా వైద్యం చేస్తున్నవని నీమీదా మా ఛానెల్ లో న్యూస్ ఇస్తామని బెదిరించడంతో సదరు వైద్యుడు వారికి గట్టిగా బుద్ధి చెప్పి పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.నకీలి విలేకర్లు పోలీసులకు అప్పగించే సమయంలో ఇద్దరు పారిపోగా ఒక వ్యక్తిని మాత్రం స్టేషన్ కు ఒప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం.సదరు విలేకర్లు విజయవాడకు చెందిన యుట్యూబ్ చానెల్ విలేకర్లు గా సమాచారం.వ్యక్తిని అదుపులోకి తీసుకొని గతంలోకుడా వీరు ఈ విదంగా ఎంతమందిని బెదిరింపులకు పాల్పడారు.. పారిపోయిన మిగత వారు ఏప్రాంతానికి చెందినవారు వంటి విషాయాలు సేకరించినున్నట్లు సమాచారం......

# గుండె వ్యాధి దమ్మ ఎద్దు మృతి.!!



**నమస్తే హైదరాబాద్ :**¯మండల కేంద్రమైన పెద్దవడుగూరులో రైతు యంపలాకు నాగేష్ కు చెందిన ఎద్దు మృత చెందిది అని తెలిపారు ఈ సందర్భంగా రైతు యజమాని మాట్లాడుతూ మృతి చెందింది. రూ. లక్ష 30,000 నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చెందారు. ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

# పత్తి పంట తొలగింపు.!!



**నమస్తే హైదరాబాద్ :** వాతావరణ పరిస్థితులు రైతులను కుంగదీస్తున్నాయి. సీజన్ ప్రారంభంలో పడిన వర్షాలను చూసి మంచి దిగుబడి వస్తుందని ఆశపడినా.. ఎడతెరిపి లేకుండా పడిన ముసురుతో పంటలు దెబ్బతిని నిరాశే మిగిల్చింది. ఆపసోపాలు పడుతూ వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటను కాపాడుకున్నా ఫలితం లేకపోయింది.
అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని కండ్లగూడూరు గ్రామంలో రైతు శివశంకర్ పత్తి పంటను తొలగించారు ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ రెండు ఎకరాలు పొలంలో పత్తి పంటను వెయ్యగా అందులో గడ్డి ఎక్కువ పంటను తొలగించినట్లు తెలిపారు

# మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం తగదు



**నమస్తే హైదరాబాద్ :** జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ గమ,మాజి ఎమ్మెల్యే అన్నా
పేదల ప్రాణాలతో ముడిపడిన ఈ సమస్యను పాలకులు విస్మరించడం దారుణం...
మాజీ ఎమ్యెల్యే అన్నా రాంబాబు
రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ఏర్పాటును పి.పి.టి పేరుతో ప్రైవేట్ వారికి అప్పగించి,ప్రభుత్వం చేతులు దులుపుకోవడం బాధ్యతారాహిత్యమని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు అన్నారు.
ఒంగోలు నగరంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు,దర్శిఎమ్యెల్యే బూచేపల్లి శివ ప్రసాద రెడ్డి ,ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ గార్లతో కలిసి మాట్లాడారు.
కూటమి ప్రభుత్వ అనాలోచిత,అసమంజస నిర్ణయాన్ని రాంబాబు , తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల పేదరికం,కరువుతో,తీవ్ర దుర్భిక్షంతో సతమవుతున్న మార్కాపురం పరిసర ప్రాంతాలకు,ప్రజానీకానికి తీవ్ర విఘాతమవుతుందన్నారు.
వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదప్రజల ఆరోగ్యం,వైద్య విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని మెడిక....

# కదిరి గవర్నమెంట్ బాయ్స్ జూనియర్ కళాశాల నందు జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం





**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, జన జాగృతి కదిరి స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో కదిరి గవర్నమెంట్ బాయ్స్ జూనియర్ కళాశాల నందు
హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐ.వి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి ఎయిడ్స్, క్షయ వ్యాది సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఆర్ట్ మందులు, అప్పుక్స్ అప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కదిరి ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర చౌదరి,కదిరి డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ అరుణమ్మ,జన జాగృతి కదిరి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, ఏఎన్ఎం శైలజ, ఓ ఆర్ డబ్ల్యు ఎస్ నీరజ,ప్యారి,నిర్మల, ఏఎన్ఎం మరియు కదిరి గవర్నమెంట్ బాయ్స్ జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# జున్నపురెడ్డి సుగుణమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్...





**నమస్తే హైదరాబాద్ :**హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ఉడుతగూడెం గ్రామానికి చెందిన జవహర్ బాల్ మంచ్ హన్మకొండ జిల్లా చైర్మన్ జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి నానమ్మ జున్నపురెడ్డి సుగుణమ్మ గుండెపోటుతో మరణించగా ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్ర లో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్...
ఎమ్మెల్యే వెంట ఐనవోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్, పోలేపల్లి బుచ్చిరెడ్డి. బొమ్మినేని రాకేష్ రెడ్డి,పర్వతగిరి మనల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# గిరిజన సంప్రదాయ వస్త్రాన్ని తలపై ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు ...

## కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు





**నమస్తే హైదరాబాద్ :**గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలకు తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. నేడు కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తీజ్ ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు..
తొలుత గిరిజన విద్యార్థి విద్యార్థినీలు ఎమ్మెల్యే నాగరాజు కు గిరిజన సంప్రదాయ వస్త్రాన్ని తలపై ధరింపజేసి ఘన స్వాగతం పలికారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. శ్రావణ మాసంలో 9 రోజుల పాటు గిరిజన యువతులు తమ సంప్రదాయక పద్ధతుల్లో కుటుంబాలు, ఆవాసాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తారని తెలిపారు. చివరి రోజున గోధుమ గడ్డి మొలకలు అందుకు ప్రతీకగా భావించి ఉత్సవాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. భిన్నత్వాలకు ఆలవాలమైన భారతదేశంలో ప్రతి ఒక్కరూ వారి పద్ధతుల్లో సర్వమానవాళి శ్రేయస్సు, పర్యావరణహితం కోసం ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. బంజారాల ఆత్మగౌరవం కోసం విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లోరాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గిరిజనులంతా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి సుస్థిరం చేసుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థుల తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు....

# నిరంతరం న్యాయవాదులపై జరు గుతున్న దాడులను అరికట్టాలి గంగూరి అజయ్ కుమార్

**నమస్తే హైదరాబాద్ :** నిరంతరం న్యాయవాదులు పై జరుగుతున్న దాడులను అరికట్టాలని గురువారం అన్నారు గంగూరి అజయ్ కుమార్ తప్పుడు కేసులు నమోదు చేస్తున్న మరియు పోలీస్ అధికారులపై మరియు న్యాయవాద వృత్తిని,న్యాయవాదులను అవమానకరంగా మాట్లాడుతున్న పోలీస్ అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలి గంగూరి అజయ్ కుమార్, అద్యక్షులు,సత్తెనపల్లి బార్ అసోసియేషన్.....పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా సత్తెనపల్లి లో ఉన్న నాలుగు న్యాయస్థానాల్లో విధులను బహిష్కరించి తాలుకా న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం వద్ద న్యాయవాదులు అందరు కలిసి నినాదాలు చేసి తీవ్ర నిరశన ను వ్యక్తం చేశారు. 1)కోట దేవదాస్ అనే నందిగామ కు చెందిన న్యాయవాది పై నందిగామ ఎస్. ఐ క్రైమ్ నెంబర్ 383 /25 అనే తప్పుడు కేసు నమోదు చేయటాన్ని వ్యతిరేకిస్తూ. 2)ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు న్యాయవాదులను మరియు న్యాయవాద వృత్తిని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ. 3) తెలంగాణలో సురేష్ బాబు అనే న్యాయవాది పై ఒక రౌడీ షీటర్ చెందిన చేసిన దాడిని ఖండిస్తూ. 4) తెలంగాణ రాష్ట్రంలో జస్టిస్ భీమపాక నగేష్ అనే న్యాయమూర్తి పై ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ. ఇలా పలు అంశాలపై మరియు జరుగుతున్న పరిణామాలపై న్యాయవాదులు తీవ్ర నిరశన వ్యక్తం చేశారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గంగూరి అజయ్ కుమార్,చిన్నం మణి బాబు,సయ్యద్ అబ్దుల్ రహీమ్, దివ్వెల శ్రీనివాసరావు,జూపల్లి శేషయ్య,జొన్నలగడ్డ విజయ్ కుమార్, రాజవరపు నరసింహారావు, ఇ. ఏడుకొండలు, బొక్కా సంగీతరావు, తవ్వా హరనాథ్,గుజ్జర్లపూడి సురేష్ బాబు,చావా జోజీ,వడియాల పాపారావు, సాయి శ్రవణ్, ఏ.వి కృష్ణా రెడ్డి,పాటిబండ్ల రవికుమార్, మంగళపురి రామారావు,బత్తుల జయప్రకాష్,లాజర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అవసరమైన ప్రతి చోట మౌలిక వసతులు కల్పించడమే నా ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...

విలీన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులుకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేస్తాం....
మీ సమస్యలు విని పరిష్కరించడమే నా బాధ్యత. మీ అందరి ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తా..
యూరియ విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు, మాయమాటలు వినవద్దు..
ఎన్టీఆర్ నగర్ గ్రామ స్మశాన వాటిక లో కనీస మౌలిక వసతుల కోసం నేడు 17 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు...









**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ స్మశాన వాటిక లో కనీస మౌలిక వసతుల కోసం 17 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...
తొలుత ఎమ్మెల్యే నాగరాజు కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు, కార్యకర్తలు...
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...
"ప్రజలకు అవసరమైన ప్రతి చోట మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్మశాన వాటికలు కూడా ప్రజా జీవనంలో ఒక ముఖ్యమైన భాగం. ఇక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీరు, విద్యుత్, కూర్చునే సదుపాయం, షెడ్లు, టాయిలెట్లు వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం. ఈ రోజు 17 లక్షల రూపాయల నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం. ప్రజల సమస్యలు విని పరిష్కరించడం నా బాధ్యత. మీ అందరి ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తాను" అని అన్నారు...
ఎన్ టీ ఆర్ నగర్ గ్రామ మహిళ సంఘాల సమావేశం కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు ను కోరగా వెంటనే స్పందించి నా నిధులు నుంచి కేటాయింపు చేసి త్వరలోనే పనులు పూర్తి చేయిస్తాననీ వారికి హామీ ఇచ్చారు...
14వ డివిజన్ పరిధిలోని చాలా వరకు ప్రజలు నిత్యం కూలినాలి చేసుకొని బ్రతికే వారు ఉంటారు వారి కోసం సుందరయ్య నగర్ లో బస్తీ దవాఖాన కోసం త్వరలోనే శంకుస్థాపన చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకోనీ వస్తానన్నారు..
ఇటీవల ఎస్ ఆర్ నగర్ గ్రామానికి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కారానికి డిపిఆర్ తయారు చేయించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి కాలనీ ముంపు గురికాకుండా శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తున్న. అలాగే డివిజన్ పరిధిలోని ఎవరైనా కబ్జాలకు పాల్పడితే ఊరుకొనేదే లేదు నేను కాని, నా కొడుకు, కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు ఎవరు ఎవరిని ప్రోత్సహించడం లేదు తప్పుడు ప్రచారాలు చేస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసువారికి విజ్ఞప్తి చేశారు...
నేను ఎమ్మెల్యేగా గెలిచిననాటి నుంచి విద్యా, వైద్యం, రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి నా ఎమ్మెల్యే జీతం నుంచి పలు చిన్న చిన్న కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నాము అన్నారు.
రైతులెవ్వరు యూరియ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం సరైన సమయంలో ఇతర దేశాలనుండి దిగుమతి సమయానికి చేయకపోవడం వల్ల యూరియ దొరకక రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరైన సమయంలో స్పందించి యూరియ ను రైతులకు అందిస్తున్నారని అన్నారు...
స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఈ అభివృద్ధి పనులకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు..
ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ , నాయకులు ఈర్ల రాజేందర్, మచ్చర్ల స్టాలిన్, సౌరం చిన్నయ్య, గొలుసుల సంతోష్, సౌరం అభిలాష్, కడెం కుమార్, భరత్, పిట్ట సుధీర్, మహిళలు సైజాజి, ఉపేంద్ర,తో పాటు డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# సూపర్ హిట్ సభ జరుపుకోవటం హాస్యాస్పదం: కైపు వెంకట కృష్ణారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్, సూపర్ హిట్ అంటూ సభ జరుపుకోవటం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల ఉద్యోగుల చైర్మన్ మరియు దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి గురువారం మీడియా సమావేశంలో విమర్శించారు. రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగులు ఉంటే వారిలో ఒక్కరికైనా నిరుద్యోగ భృతి ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. స్థాపించని పరిశ్రమలతో అగ్రిమెంట్లు చేసుకున్నంత మాత్రాన ఉద్యోగాలు ఇచ్చినట్లు అని వెంకటకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. మహిళలకు నెలకు 1500 అంటూ నయవంచన చేశారని ఆయన మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ ద్వారా సొంతగా 20000 రైతులకు ఇస్తామని చెప్పి మాట మార్చారని వెంకట కృష్ణారెడ్డి అన్నారు. హామీలలో సగం కోత పెట్టడాన్ని సూపర్ హిట్ అంటారా అని ఆయన ఎద్దేవా చేశారు. జర్నలిస్టులకు ఉచిత నివాస స్థలం హామీ అమలు చేశారా అంటూ వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన తెలియజేశారు.



# బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి బదిలీ



**నమస్తే హైదరాబాద్ : సతీష్** జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న వెంకట మురళి బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల్లో కలెక్టర్లను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వెంకట మురళి స్థానంలో వినోద్ కుమార్ ను నియమించారు. పనిచేసిన కాలంలో వెంకట మురళి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలకు దగ్గరయ్యి వారి సమస్యలను పరిష్కరించడంలో సఫలీకృతమయ్యారు. పేదవారి పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని వారికి సహాయ సహకారాలు అందించారు. పాలన వ్యవస్థను గాడిలో పెట్టి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ విపత్తుల సమయంలో ముందు చూపుతో వ్యవహరించి గ్రామాలు నీటమునగ కుండా కాపాడారు. జిల్లా ప్రజల మన్ననలు పొంది శభాష్ అనిపించుకున్నారు.

# హాయిగా నిద్రపోతున్న పశువైద్య సిబ్బంది

**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రమైన గుడ్లూరులో పశువైద్యశాలలో వైద్య సిబ్బంది గురువారం మధ్యాహ్నం 2:51 నిమిషాల సమయంలో ఫ్యాను కింద దర్జాగా నిద్రపోతున్న దృశ్యాన్ని క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కెమెరా తో చిత్రీకరించారు.




# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో పార్టీలో చేరిన 32. వైసిపి కుటుంబాలు



**నమస్తే హైదరాబాద్ :**నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి పనులకు, ఆయన నాయకత్వానికి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి.పట్టణం లోని కార్యాలయంలో గురువారం వలేటివారిపాలెం మండలం, అంకభూపాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బక్కమంతుల మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు శ్రీనివాసులు, డీలరు పంది లక్ష్మీనారాయణ బూత్ కమిటీ నెంబరు బత్తుల సైదులు, ప్రగడ తిరుపాలు ప్రగడ అనంతయ్య, పంది మాల్యాద్రి ఆధ్వర్యంలో వడ్డేపాలెం గ్రామానికి చెందిన 32 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడిఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో గురువారంతెలుగుదేశం పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన నూతన సభ్యులకు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు లభిస్తాయని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
పార్టీలో చేరిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు గారు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, ఆయన నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలో చేరామని తెలిపారు.

బత్తుల రమణయ్య
బండారు సీతారాములు
బండారు బ్రహ్మయ్య
బత్తుల వెంకటరత్నం
తమ్మిశెట్టి మాలకొండయ్య
బండారు శ్రీను
బండారు శేషగిరి
బత్తుల రాము
బండారు వెంకటేశ్వర్లు
బండారు వెంకట్రామయ్య
బండారు ప్రసాద్
బండారు కొండయ్య
బత్తుల చినరాములు
బండారు సూర్యనారాయణ
కుంచాల శ్రీను
కుంచాల అంకమ్మరావు
బండారు చిన్న వెంకటే
తమ్మిశెట్టి రమణయ్య
బత్తుల చిరంజీవి
బత్తుల గోపి
బత్తుల సీతారాములు
తమ్మిశెట్టి పుల్లయ్య
బండారు రంజాన్
ఉండారు ఖాజావలి
బండారు హజరత్
బండారు వంశీ
బండారు ప్రసాద్
తమ్మిశెట్టి ముత్యాలరాజు
బత్తుల శివ
బత్తుల బ్రహ్మేంద్ర
బత్తుల శేషగిరి
బత్తుల గురవయ్య
బత్తుల రాజమోహన్ కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు ఎల్ఈడి టీవీ బహుకరించిన.. పోక నాయుడు



**నమస్తే హైదరాబాద్** పామూరు పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాలు ద్వారా నేరాలను పరిశీలించేందుకు అవసరమైన ఎల్ఈడి టీవీ ని. టి ఎన్ ఎస్ వి జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు గురువారం బహూకరించారు .ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు ఎల్ఈడి టీవీని బహుకరించిన పోక నాయుడు బాబును అభినందించారు.

# సినిమా



## కిష్కింధపురి మూవీ రివ్యూ.. బెల్లంకొండ హిట్టు కొట్టాడా..?

బెల్లంకొండ శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా కౌశిక్ పెగళ్లపాటి తెరకెక్కించిన చిత్రం కిష్కింధపురి. హార్రర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం తాజాగా విడుదలైంది. మరి ఈ సినిమా ఎలా ఉంది..? బెల్లంకొండ కోరుకున్న హిట్ తీసుకొచ్చిందా లేదా అనేది పూర్తి రివ్యూలో చూద్దాం..

కథ:

రాఘవ్ (బెల్లంకొండ శ్రీనివాస్), మైథిలి (అనుపమ పరమేశ్వరన్) ఇద్దరూ ప్రేమికులు.. ఒకేచోట పని చేస్తుంటారు. హార్రర్ హౌజ్ అనే కాన్సెప్ట్ తీసుకుని లేని దెయ్యాలను ఉన్నాయని చూపించి జనాలను నమ్మించి.. వాళ్లకు కిక్ ఇస్తుంటారు. అలా ఓసారి కిష్కింధపురి సువర్ణ మాయ రేడియో స్టేషన్‌కు వెళ్తారు. వాళ్లతో పాటు మరో 8 మంది వస్తారు. అప్పటి వరకు వాళ్లు సెట్ చేసిన మాయలు కాబట్టి ఏం కాదు.. కానీ అక్కడ నిజంగానే ఆత్మ ఉంటుంది. ఆ కిష్కింధపురి ఊరిలో సువర్ణమాయ రేడియో స్టేషన్ నుంచి వచ్చే వింత వాయిస్ విని చుట్టు పక్కల వాళ్లెవ్వరూ అటువైపు కూడా వెళ్లరు. కానీ రాఘవ్ బ్యాచ్ అక్కడికి వెళ్లిన తర్వాత ఒక్కొక్కరుగా చనిపోతూ ఉంటారు. దాంతో అసలక్కడ ఏముంది..? రేడియో స్టేషన్‌లో 1989లో ఏం జరిగింది..? అసలు ఆత్మ కథ ఏంటి అనేది స్క్రీన్ మీద చూడాలి..

కథనం:

హార్రర్ థ్రిల్లర్స్‌కు ఆయువు పట్టు స్క్రీన్ ప్లే.. కథ లేకపోయినా.. కథనం ఉంటే చాలు పాస్ అయిపోతుంటాయి. కిష్కింధపురి ఈ విషయంలో సగమే సక్సెస్ అయింది.. చాలా ఇంట్రెస్టింగ్‌గా సినిమా మొదలవుతుంది. మరీ ముఖ్యంగా తొలి 10 నిమిషాలు అదిరిపోతుంది. 1989లో కథ ఓపెన్ అయిన వెంటనే వింత శబ్దాలతో సౌండ్ ఎఫెక్ట్స్ కూడా అదిరిపోయాయి. చాలా క్యూరియాసిటీ మధ్య మొదలైన సినిమా.. ఆ తర్వాత 20 నిమిషాలు నీరసంగా సాగుతుంది. ఏదో పెట్టాలి కాబట్టి పెట్టాలి అనిపించే పాట బాగా ఇబ్బందికరంగా అనిపించడమే కాదు.. కథకు కూడా అడ్డం పడుతుంది. అరగంట తర్వాత అసలు ఆట మొదలైంది.. ఇంటర్వెల్ వరకు చాలా వేగంగా వెళ్లిపోతుంది కథ. కొన్ని సీన్స్ అయితే బాగా భయపెట్టారు కూడా. స్క్రీన్ ప్లే కూడా బాగా రేసీగా వెళ్లిపోయింది. ముఖ్యంగా ఓ ట్రైన్ సీన్ అయితే నెక్ట్స్ లెవల్. ఇంటర్వెల్ తర్వాత ఫ్లాష్ బ్యాక్ వీక్.. దెయ్యానికి ఉండే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ చాలా రొటీన్‌గా అనిపిస్తుంది. దానికితోడు రాఘవ లారెన్స్ తీసిన కాంచన సిరీస్ గుర్తుకొస్తుంది ఆ ఫ్లాష్ బ్యాక్ చూస్తుంటే. ఆ తర్వాత కూడా చాలా సేపు నీరసంగానే సాగుతుంది కథ. ప్రీ క్లైమాక్స్ వరకు స్లో నెరేషన్ బాగా ఇబ్బందే. క్లైమాక్స్ కూడా కాస్త రొటీన్ అయిపోయింది. కాకపోతే కొన్ని సీన్స్ మాత్రం సినిమాను చూడాలనిపించేలా చేసాయి. ముఖ్యంగా ఫస్టాఫ్‌లో వచ్చే హార్రర్ సీన్స్ బాగున్నాయి.. సెకండాఫ్ స్మశానం సీన్ కూడా బాగుంది. టెక్నికల్‌గా మాత్రం కిష్కింధపురి ఆకట్టుకుంటుంది..

నటీనటులు:

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన నటనతో ఆకట్టుకున్నాడు. యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాల్లో అతని పెర్ఫార్మెన్స్ బాగుంది. అనుపమ పరమేశ్వరన్ సినిమా అంతా ఒకెత్తు అయితే.. క్లైమాక్స్‌లో మరో ఎత్తు. సాండీ మాస్టర్ కూడా అదరగొట్టాడు. లోక తర్వాత మరో ఖతర్నాక్ క్యారెక్టర్ పడింది ఈయనకు. హైపర్ ఆది అక్కడక్కడా బాగానే నవ్వించాడు. సుదర్శన్ పర్లేదు. శ్రీకాంత్ అయ్యంగార్, భద్రం.. మిగిలిన అందరూ తమ తమ పాత్రలకు న్యాయం చేసారు.

టెక్నికల్ టీం:

చైతన్ భరద్వాజ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్లస్. హారర్ సన్నివేశాల్లో %దీ+వీ% భయాన్ని డబుల్ చేసింది. విజువల్స్ కూడా బాగున్నాయి. సినిమాటోగ్రఫీ వర్క్ బాగుంది. ఎడిటింగ్ పర్లేదు. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం ఫస్టాఫ్ వరకు బాగుంది.. కీలకమైన సెకండాఫ్ మాత్రం వదిలేసాడేమో అనిపిస్తుంది. సెకండ్ హాఫ్‌లో ట్విస్టులు బాగున్నా.. కథనం అంతగా ఆకట్టుకోలేదు. క్లైమాక్స్ ఊహించినట్టు అనిపించినా, సీక్వెల్ హింట్ ఇవ్వడం ఆసక్తి రేపుతుంది. రాముడి ఎపిసోడ్ కూడా బాగానే ఉంది.





## ఆరోగ్యానికి ఆవ నూనె.. కీళ్ల నొప్పుల నుంచి అందం పెంచుకోవడం వరకు.

ఈ రోజుల్లో మార్కెట్లో అనేక రకాల నూనెలు అందుబాటులో ఉన్నాయి. ఆలివ్ నూనె నుండి బియ్యం ఊక వరకు ఇంకా చాలా రకాలు ఉన్నాయి. ఈ నూనెలన్నింటికీ వాటి స్వంత ప్రయోజనాలు ఉన్నాయి. భారతీయ ఇళ్లలో వేర్వేరు నూనెలను ఉపయోగిస్తున్నప్పటికీ, ఆవ నూనెతో మాత్రమే తయారుచేసే కొన్ని వంటకాలు ఉన్నాయి. ఆవ నూనె ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఆవ నూనెలో నొప్పి నివారణ మందులుగా పనిచేసే అనేక అంశాలు ఉన్నాయి. కీళ్ల నొప్పి అయినా, చెవి నొప్పి అయినా ఈ సమస్యలన్నింటికీ ఆవ నూనె ఔషధంలా పనిచేస్తుంది. ఆవ నూనె వాడకం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..ఆవ నూనెను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చని, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఆవ నూనె చర్మాన్ని తేమ చేస్తుంది, చర్మ ఆకృతిని మెరుగుపరుస్తుంది. చర్మం పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఆవ నూనె జుట్టు మూలాలను బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఆవపిండిలో తగినంత మొత్తంలో మెగ్నీషియం లభిస్తుంది. ఇది ఆస్తమాతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జలుబు సమయంలో కూడా దీనిని ఉపయోగించవచ్చు. ఆవాల నూనె దాని యాంటీ బాక్టీరియల్ లక్షణాల కారణంగా మొటిమలను తగ్గించడానికి, చర్మపు మచ్చలను తొలగించడానికి సహాయపడుతుంది. ఆవ నూనెతో ఆవిరి పీల్చడం వల్ల జలుబు, దగ్గు, సైనస్ రద్దీ నుండి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, శరీర నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి మసాజ్‌లో ఆవ నూనెను ఉపయోగిస్తారు. ఆవ నూనె శరీరంలో సాధారణ రక్త ప్రసరణకు కూడా సహాయపడుతుంది. మీకు పంటి నొప్పి ఉంటే, ఆవ నూనెలో ఉప్పు కలిపి మీ చిగుళ్ళను తేలికగా మసాజ్ చేయండి. ఇది మీ పంటి నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వాటిని బలోపేతం చేస్తుంది.

పడుకునే ముందు ఆవ నూనెతో మీ పాదాలను మసాజ్ చేస్తే, అది మీ కంటి చూపును మెరుగుపరుస్తుంది. మీ మనసుకు విశ్రాంతినిస్తుంది. ఆవ నూనెలో ఉండే థయామిన్, ఫోలేట్, నియాసిన్ వంటి విటమిన్లు శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఆవ నూనె శరీర రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా పనిచేస్తుంది. శరీర బలహీనతను తొలగించడానికి, ఆవ నూనెను క్రమం తప్పకుండా తీసుకోండి. ఆకలి చాలా తక్కువగా లేదా అస్సలు లేనట్లు అనిపిస్తే దీని కారణంగా మీ ఆరోగ్యం కూడా దెబ్బతింటుంటే, ఆవ నూనె మీకు ఉపయోగకరంగా ఉంటుంది. దీని వినియోగం ఆకలిని పెంచుతుంది.



## ఏంటి ఎండిన నిమ్మకాయలతో ఇన్ని ప్రయోజనాలా?.. తెలిస్తే వాటిని అస్సలూ పడేయరు!

సాధారణంగా వంటగదిలో నిల్వ చేసిన కూరగాయలు, పండ్లు ఎండిపోయితే వాటిని చాలా మంది చెత్తబుట్టలో పడేస్తారు. కానీ కొన్ని ఎండిన పండ్లు, కూరగాయాల వల్ల కూడా అనే ప్రయోజనాలు ఉన్నాయి. వాటిలో నిమ్మకాయ ఒకటి. చాలా మంది ఎండిపోయిన నిమ్మకాయలు పనికిరావని వాటిని పాడేస్తుంటారు. కానీ వాటిని అనేక ప్రయోజనాల కోసం ఉపయోగించ వచ్చని చాలా మందికి తెలియదు. నిమ్మకాయలు ఆహార రుచిని పెంచడమే కాకుండా, అందం సంరక్షణ, ఇంటిని శుభ్రపరచడానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి ఈ ఎండిన నిమ్మకాయలను పారవేయకుండా ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం.ఎండిన నిమ్మకాయలను పాడేయకుండా వాటని సహజ ఎయిర్ ఫ్రెషనర్‌గా మనం ఉపయోగించవచ్చు. దీని కోసం, ఎండిన నిమ్మకాయలను చిన్న ముక్కలుగా కట్ చేసి గదిలోని ఏదైనా మూలలో ఉంచండి. నిమ్మకాయల నుంచి వచ్చే సూక్ష్మమైన పుల్లని వాసన గదిలోని దుర్వాసనను తొలగిస్తుంది. అలాగే వాతావరణాన్ని తాజాగా, ఆహ్లాదకరంగా చేస్తుంది.అలాగే ఎండిన నిమ్మకాయాలను వంటగదిని శుభ్రం చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఎలా అంటే నిమ్మకాయలలో సిట్రిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది, ఇది వంటగదిలోని గ్రీజు, జిడ్డు వంటి మరకలను తొలగించడానికి చాలా బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి మీరు ఎండిన నిమ్మకాయలు, బేకింగ్ సోడాతో కలిపి సహజ క్లీనర్‌ను తయారు చేసుకోవచ్చు.ఈ రెండింతో తయారు చేసిన మిశ్రమాన్ని ఉపయోగించి, మీరు గ్యాస్ స్టవ్‌లు, సింక్‌లు, టైల్స్‌పై ఉన్న మొండి మరకలను సులభంగా శుభ్రం చేయవచ్చు. ఈ పద్ధతి ఖరీదైన రసాయన క్లీనర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. అలాగే పర్యావరణానికి కూడా చాలా మంచిది.చర్మ సౌందర్యం కోసం కూడా ఎండిన నిమ్మకాయలను ఉపయోగించవచ్చు. దీని కోసం, మీరు ఇంట్లో సులభంగా ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. ఎండిన నిమ్మకాయలను ఎండబెట్టి, ముల్తానీ మిట్టితో కలిపి ముఖానికి అప్లై చేయండి. ఈ ఫేస్ ప్యాక్ చర్మంపై ఉన్న టాన్‌ను తొలగిస్తుంది. అలాగే ఇది చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. ఎప్పుడూ తాజాగా ఉంచుతుంది.

## ఐదుగురు బ్యాట్స్ మెన్, ముగ్గురు ఆల్ రౌండర్లు, ముగ్గురు బౌలర్లు..

యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు సులభంగా గెలిచిన తర్వాత, ఇప్పుడు అందరూ పాకిస్థాన్‌తో జరిగే హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈసారి ఆదివారం కాదు, సూపర్ సండే కానుంది, ఎందుకంటే ఆసియా కప్లో పాకిస్థాన్, భారత జట్టుతో తలపడనుంది. సెప్టెంబర్ 14న జరగనున్న ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో ఎవరుంటారో ఇప్పటికే ఒక పెద్ద హింట్ లభించింది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత జట్టులో 5 బ్యాట్స్‌మెన్, 3 ఆల్‌రౌండర్లు, 3 బౌలర్లు ఉంటారని తెలుస్తోంది.పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఈ టీమ్ ఉంటుందా?

పాకిస్థాన్‌తో తలపడే భారత జట్టులో ఎవరు ఉంటారనే ప్రశ్నకు, మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ఇచ్చిన సమాధానం ద్వారా తెలుస్తుంది. అజయ్ జడేజా ప్రకారం.. యూఏఈతో ఆడిన జట్టునే పాకిస్థాన్‌తో కూడా ఆడనుంది. అంటే జట్టులో ఎలాంటి మార్పులు ఉండవు. ఈ విషయాన్ని అజయ్ జడేజా భారత్ %ఌం% యూఏఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు సోనీ నెట్‌వర్క్ ఛానెల్‌లో మాట్లాడారు.

యూఏఈకి వ్యతిరేకంగా భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌పై అజయ్ జడేజా మాట్లాడుతూ.. "యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 8 మంది బ్యాటర్లను ఆడించకూడదు. కానీ, అలా ఆడిస్తే.. పాకిస్తాన్‌తో ఆడాల్సిన జట్టు అదే" అని అన్నారు. అంటే, యూఏఈ మీద ఆడిన జట్టునే పాకిస్థాన్ మీద కూడా ఆడిస్తారు.

భారత ప్లేయింగ్ ఎలెవన్ (అంచనా)

యూఏఈతో ఆడిన జట్టునే పాకిస్థాన్‌తో కూడా ఆడిస్తే, ఈ క్రింది విధంగా భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్ ఉండవచ్చు.

బ్యాట్స్‌మెన్:

శుభ్?మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్)

ఆల్‌రౌండర్లు:

హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్

బౌలర్లు:

కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా



## ఆ 5 సిక్సర్ల తర్వాత మారిపోయిన రింకూ సింగ్ జీవితం.

రింకూ సింగ్ ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాడు. అక్కడ టీం ఇండియా సెప్టెంబర్ 14న ఆసియా కప్ 2025లో తన తదుపరి మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో ఆడనుంది. దీనికి ముందు రింకూ సింగ్ తనకు కాబోయే భార్య ప్రియా సరోజ్ మధ్య ఉన్న సంబంధం గురించి ఒక పెద్ద విషయాన్ని బయటపెట్టాడు. రింకూ, ప్రియా ఇటీవల నిశ్చితార్థం చేసుకున్నారు. నవంబర్‌లో వారికి పెళ్లి జరగాల్సి ఉంది, కానీ అది వచ్చే ఏడాదికి వాయిదా పడింది. ఐపీఎల్‌లో తాను కొట్టిన ఆ 5 సిక్సర్లు వారి బంధాన్ని ఎలా బలోపేతం చేశాయో రింకూ వెల్లడించాడు.

5 సిక్సర్ల కథ

ఐపీఎల్ 2023లో ఒక మ్యాచ్‌లో, కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చివరి ఓవర్‌లో గెలవడానికి 29 పరుగులు అవసరం. అప్పుడు రింకూ సింగ్ వరుసగా 5 సిక్సర్లు కొట్టాడు. ఆ మ్యాచ్‌లో కోల్‌కతా గెలుస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ, మొదటి బంతికి ఉమేశ్ యాదవ్ సింగిల్ తీసి రింకూకు స్ట్రైక్ ఇచ్చాడు. ఆ తర్వాత రింకూ వరుసగా 5 సిక్సర్లు కొట్టి తన జట్టును గెలిపించాడు.

2 ఏళ్ల తర్వాత రింకూ సంచలన విషయాలు

ఆ సంఘటన జరిగి రెండు సంవత్సరాలు అయిన తర్వాత, రింకూ ఆ 5 సిక్సర్లు ప్రియాతో తన బంధాన్ని ఎలా బలోపేతం చేశాయో గుర్తు చేసుకున్నాడు. రాజ్ షమనీ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. ఆ సమయంలో ప్రియా సరోజ్ తండ్రికి తాను ఎవరో తెలియదని చెప్పాడు. ప్రియా సరోజ్ తండ్రి తుఫానీ సింగ్ ఒక ఎంపీగా పనిచేసారు, ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు.

రింకూ సింగ్ ఆ ఇన్నింగ్స్ ఆడినప్పుడు ప్రియా సరోజ్ చాలా ఎమోషనల్ అయిందని చెప్పాడు. ఆమె ఫోన్‌లో ఏడ్చిందని, సాచి దీదీ (క్రికెటర్ నితీశ్ రాణా భార్య) తనతో చెప్పిందని అన్నాడు. ఆ రోజు తనకు చాలా ముఖ్యమని రింకూ అన్నాడు. ఆ 5 సిక్సర్ల తర్వాత ప్రజలు తనను గుర్తించడం మొదలుపెట్టారని, అందుకే ఇప్పుడు విషయాలు సులభంగా మారతాయని తాను భావించానని చెప్పాడు. ఆ సమయంలో తన తండ్రికి తాను ఎవరో తెలియదని, అతనికి క్రికెట్‌పై కూడా ఆసక్తి లేదని రింకూ వివరించాడు. అందుకే ప్రియా తండ్రికి తన గురించి పెద్దగా తెలియదని చెప్పాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..